


ఇవ్వాళైనా చచ్చిపోదామనుకున్నాడు ధర్మరాజు. —

ఈ ఆలోచన మొదటిలో కలిగింది. గోడమీది గడియారం సెకన్ల ముల్లులాగ కళ్ళు [illegible] నిశ్శబ్దం భంగించి. రోజూ ధర్మరాజుకు ఆ ఆలోచన రాగానే గడియారం సెకన్ల ముల్లాగడం జరుగుతుంది.

అంతే కాదు, కిటికీ తలుపులోంచి శూన్యంలోకి చూస్తూ కూర్చున్న ధర్మరాజు చెవులకు ఆకాశంలో నించి వస్తున్న ఓ గీతం వినబడుతుంది. ఆ గీతం అంటే ధర్మరాజుకు పిచ్చి కోపం.

జీవితం మీద విరక్తి ఏర్పడుతున్నప్పుడు ఆసక్తి కల్గించే గీతం అది. కిటికీ తలుపులోనుంచి చలిగాలితోపాటు దివ్వెను దాటుకువస్తోంది ఆ గీతం. దానికి అర్థం చాలెడు వుంది. బ్రతికినంతకాలం ఎంతో ఆనందం పొందాలట. ఆనందంతో ఏదో వెతుక్కోవాలట. దాని అర్థాన్ని తెలుసుకొని ధర్మరాజు చెదిరి కొరుకున్నాడు. బ్రతుకుతూ ఆనందం అక్కర్లేదని నన్నుగోడు కున్నాడు.

అతను ఆలోచిస్తున్నాడు. గడియారం ఆలోచనతో పోటీ పడి మోగుతూ ముందుకు సాగుతోంది. ఆ మోత తనని వెక్కిరించుతున్నట్లుగా వుంది ధర్మరాజుకు.

ఎందుకంటే ఆ మోతను వినగలడు గాని ఆ గడియారాన్ని చూడలేడు. అతనికి కళ్ళు వున్నాయి. కాని చూపులేవు. అతను పుట్టు గ్రుడ్డివాడు.

చూడాలనే ఆశ ఎక్కువయినప్పుడు చూచేశక్తి లేక నిరాశని కౌగలించుకోటం ధర్మరాజుకి అలవాటు. ఆ నిరాశా కౌగిలిలో ఎంతో సుఖాన్ని పొంది ఈ ప్రపంచాన్నుంచి శాశ్వతంగా తప్పుకుందామనుకుంటాడు. అయినా అతనికి సాధ్యంకాలేదు.

తనకు చూపులేనితనం ఒక పరిష్కారం, చావు ఒక సమస్య అనుకుంటాడు ధర్మరాజు. చావును సమస్యగా భావించి దానిని పరిష్కరించలేక పోయానని అప్పుడప్పుడు ఏడుస్తాడు కూడా. ఏడుస్తూనే ఎక్కువగా ఆలోచిస్తాడు.

చావు బ్రతుక్కి గమ్యం అనేది తనలాంటి వాళ్ళకేనేమో. అంతపొడుగు జీవితం సాగిన తర్వాత ఆ గమ్యం అవసరం లేదు తనకి. ఆ గమ్యం తనకి మధ్యలోనే రావాలి.

బ్రతకటం ఒక అలవాటు. అయితే చావటం అలవాటు కాదు. చావు కూడా అలవాటయితే తను ప్రత్యేకంగా కోరుకోనేవాడు కాదు. కోరుకోటంలో అనేక బాధలు ఇమిడి వున్నాయి. అయితే బాధలుపడి చచ్చిపోవాలో, బాధలు పడలేక చచ్చిపోవాలో తనకి అర్థం కావటం లేదు.

తనకు ఇప్పుడు పాతికేళ్ళు. ఇంత వరకు జీవితంలో తను గ్రుడ్డివాడినన్న బాధ తప్ప మరేమీ మిగలలేదు. మరేమీ వెంటాడలేదు. అన్నిపనులు రాజయ్యచేసి పెట్టడం, అమ్మ అన్నం తినిపించటం,

వేవో, వేవాతలు, ఆరుగులుపోటం తిప్పవలో ...గా తెలియదు.

పై విధంగా ఆలోచించుకొని బరువు తెర్చుకొనే సరికి చూపులేని కళ్లలో నుంచి నీటి బిందువులు జలజల రాలాయి. ఆకన్నీటి బిందువులను తుడుచుకున్న తర్వాత అతనికి ప్రపంచంలో అర్థంకానివి ఆ బిందువులే అనిపించింది.

తనకు అన్నం తినిపించుతున్న అమ్మను గురించి ధర్మరాజు ఎక్కువగా ఆలోచించుతాడు.

అమ్మ పాపం ముసలిది. తనను పాతికేళ్లవాడు అని యిప్పుడుకూడా కాపలా కాస్తోంది. అలా కాపలా కాస్తూవుంటే అమ్మ అంత పిచ్చిది ప్రపంచంలోమరొకటి లేదని పించుతుంది ధర్మరాజుకి. అయితే అమ్మమీద అతనికి కోపం కూడావస్తుంది. ఆ ముసలి తల్లి అప్పుడప్పుడు ఏడుస్తూ వుంటుంది. ఆ ఏడ్పు విన్న ధర్మరాజు తనను గ్రుడ్డివాడిగాకని, ఎందుకు కన్నావా అని పశ్చాత్తాపం పడ్తుంది కాబోలునని అనుకుంటాడు.

కొడుకును గ్రుడ్డివాడిగా కని యిప్పుడు ఏడిస్తే ఏమిలాభం?

ఎందుకు ఏడుస్తున్నావనిగాని, ఏడ్పు మానమని గాని ధర్మరాజు ఎప్పుడూ ఆమెను అడగలేదు. అదంతా నటన అని అనుకుంటాడు ప్రపంచంలో అమ్మతోసహా అంతా తనని మోసగించుతున్నారనుకుంటాడు ధర్మరాజు.

తలుపు తెరచిన చప్పుడయింది లైటు వేసిన చప్పుడుకూడా వినిపించింది ధర్మరాజుకి రాజయ్యవచ్చి పాలగ్లాసు మంచానికిప్రక్కవున్న టీపాయ్‌మీద పెట్టాడు. వాడు రోజూ ఒకే టైముకి పాలు తెస్తాడు ధర్మరాజు త్రాగిన తర్వాత గ్లాసుతీసుకు వెళ్లిపోతాడు.

రాజయ్య ఆపెద్దమేడలో పెద్ద నమ్మకమున్న నౌకరు. ధర్మరాజు పనులన్నీ రాజయ్యే చేసిపెడుతూవుంటాడు. ధర్మరాజు రాజయ్యను చూడలేదుకాని, రాజయ్య మాటలు మాట్లాడే తీరు విని చాలా మంచివాడను కుంటారు. అప్పుడప్పుడు ధర్మరాజు రాజయ్యమీద విసుగుకల్గుతూవుంటుంది. బాల్కనీలో తనుతిరుగుతున్నపుడు రాజయ్య ప్రక్కనేవుంటాడు రాజయ్య ప్రక్కనలేకపోతే ధర్మరాజు బాల్కనీనుంచి దూకి చచ్చి ...నికి ప్రయత్నించేవాడే.

"ఏమిటి బాబూ ఆలోచిస్తున్నారు" పాలు త్రాగండి

రాజయ్యఅన్నమాటలు ధర్మరాజు చెవిలో పడ్డాయి. చచ్చిపోదామని గట్టిగా నిర్ణయించుకున్న తరువాత రాజయ్య మాటలు వినటం యిదేమొదటిసారి ధర్మరాజుకి. అందువలన ధర్మరాజుకి మరలకోపం వచ్చింది. విషం త్రాగమని రాజయ్య అనివుంటే ధర్మరాజు ఎంతో సంతోషించి వుండేవాడు. సంతోషించలేదు. కోపాన్ని బయటకు చూపలేదు. పాలు త్రాగి గ్లాసునుచేతులు అలవాటుగా టేబుల్‌మీద పెట్టాయి.

"యింకపడుకోండి బాబుగారూ పొద్దుపోయింది అని రాజయ్య లైటుతీసి బెడ్ లైటువేసి, వెళ్లుతున్నాడు. వెళ్తున్నవాడ్ని వెనక్కి పిలిచాడు ధర్మరాజు. రాజయ్య దగ్గరవచ్చి నిలబడ్డాడు. ధర్మరాజు పడుకున్న మంచం పట్టెను పట్టుకుని అడిగాడు."అమ్మ ఏంచేస్తోందిరా?"

"క్రిందిగదిలో పడుకున్నారండి..యీమధ్య అమ్మగారు చిక్కిపోతున్నారండి.

"ఎందుకని" కొంచెం ఉత్కంఠను కోపాన్ని మిళితంచేసి ప్రశ్నవేశాడు ధర్మరాజు.

"తమమీద బెంగతోనే బాబూ."

"నేను బ్రతికేవున్నానుకదరా! యీసారి ఆకనికంఠంలో కసి కనబడింది. ఆ కసిని ధర్మరాజు పెదవులమీద విరిసిన నీరసపు నవ్వును పరిశీలనగా చూశాడు రాజయ్య.

"మీరు బ్రతికివుండాలనే అందరికోరిక బాబూ. మీరువుంటే యిక్కడ చాలామంది బ్రతుకుతారు. బ్రతకటంలో ఆనందంవుంది బాబూ."

"ఇలాంటి గ్రుడ్డివాడికి బ్రతకటంలో ఏమి ఆనందం వుంటుంది"

"ఆనందం, సంతోషం, మరొకచోటు నుంచి వెతుక్కుంటూ రావు. మనగుండెలోనే వుంటాయిబాబూ!" అని లైటుతీసి తలుపులు చేరగిలవేసి వెళ్లిపోయాడు. పడుకొని రాజయ్య ఆలోచిస్తున్నాడు. రాజయ మాటలలో నిజము ఎంత అని.

రాజయ్య ముసలివాడని అమ్మచెబుతూ వుంటుంది. తను రాజయ్యను ఎప్పుడూ చూడలేదు. అసలు యీప్రపంచంలోఎవరినీ చూడలేదు. తనుగ్రుడ్డివాడవటం ప్రపంచం తనవంకచూస్తూ వుండవచ్చుజాలితో. రాజయ్యతనదగ్గరే పనిచేస్తున్నాడు కొద్దిజీతానికి. అప్పుడప్పుడు వాడు చెప్పేమాటలు ప్రకారం వెలుగుకొరై దుగురు బ్రతకాలివాడివీనాద. అయినా వాడు ఓర్పుతో జీవితాన్ని ఈదుకుంటూ వస్తున్నాడని వాడేచెప్తాడు తనకి. కొద్దిడబ్బుతో కొంతమంది బ్రతుకుతూ ఎన్ని బాధలు ఎదుర్కొంటూవున్నా రాజయ్యకు జీవితం అంటే ఎందుకని ప్రేమ?

జీవితమంటే అర్థంకానిది యింకా ఏదో వుందనిపించింది అపుడు ధర్మరాజుకి.

అయినా తనుచచ్చిపోవాలనుకున్నాడు అమ్మ ఏడ్పువినకూడదు— తను ఏడ్వకూడదు. జీవితంలోవున్న నిరాశ, నిస్పృహ, అసంతృప్తుల నుంచి తప్పుకోవాలంటే తప్పక చావాలి.

మంచంమీద నుంచి లేచి కిటికీవరకు తడుముకుంటూ వెళ్లి కిటికీతలుపులు తెరిచాడు. బయట వస్తూవున్న చలిగాలి ఒక్కసారిగా లోపలకు దూకింది కిటికీగుండా ఆచలిగాలి ద్వారానే వినబడుతూనేవుంది ఓ గీతం—

వాకు బ్రతకాలని వుంది
యింకా ఎక్కడికోవెళ్లాలనివుంది.

ఉలిక్కిపడ్డాడు ధర్మరాజు. ఆత్ర్యా.. ఏడ్పువచ్చిందికూడా. తను చచ్చిపోదామనిఅన కున్నప్పుడల్లా ఆగీతిక వినబడుతూనేవుంది. తనమీద పగపట్టినట్లుగా వుంది ఆ గీతం, హఠాత్తుగా ఆపాడుతున్న గొంతుక పగిలిపోతే.... గుండెఆగిపోతే.....ఆగీతంలో ఎంత బలమున్నదో తెలుస్తుంది. అనుకున్నాడు ధర్మరాజు. అంతేకాదు, యింకాచాలా కోరుకున్నాడు అతను తను ఆగీతిక వినకూడదనీ ఆచలిగాలి సుడులు మారితిగా తిరిగి ప్రళయాన్ని సృష్టించాలని, తన చెవులు పగిలిపోవాలనిన్నీ. కాని అందులో ఏఒక్కటీ జరగలేదు. ఆగీతం మాత్రం వినబడుతూనేవుంది.

యీసారి ధర్మరాజుకుబ గా కోపంవచ్చింది. విసురుగా కిటికీ తలుపుమూసి మంచంమీద కూర్చున్నాడు. ఆగీతం యింకా తనకి వినిపించుతున్నట్లుగానే వుంది. గదిలోఅటు యిటు కొంతసేపు పచార్లు చేశాడు. అతనికి పిచ్చి పట్టినట్లుగావుంది. వెంటనే బిగ్గరగా రాజయ్యను కేకవేశాడు. కొంచెం సేపటికి రాజయ్య వచ్చి లైటువేశాడు. రాజయ్య వచ్చిన చప్పుడు వినగానే "రాజయ్యా...ఆ పాటలుపాడేది ఎవరు"

"నాకు తెలియదు బాబూ"

"వెళ్లిచూచిరా"

రాజయ్య చిన్నగా నవ్వుకున్నాడు. ఎందు

(49 వ పేజీ చూడుడు)

# బ్రతుకు భయం

(15 వ పేజీ తరువాయి)

కంటే ధర్మరాజు అప్పుడప్పుడు యీవిధంగా తనకుతోచింది చేయమనటం అలవాటే. అందువలన రాజయ్య 'అట్లాగే' అనిచెప్పి క్రిందకువచ్చాడు.

ధర్మరాజు రెండంతస్తుల మేడకెదురుగా ఒక సత్రంవుంది. ఆసత్రం పగలంతా ఖాళీగా వుంటుంది. చీకటి పడేసరికి దానినిండా జనంచేరుతారు. అందులో చాలమంది అడుక్కుతినే వాళ్ళు, కుంటివాళ్ళు, గ్రుడ్డివాళ్ళు వుంటారు. చాలారాత్రివరకు అరుపులు, కేకలు, మూలుగులు, పిచ్చిపాటలు అక్కడ వినబడుతూనే వుంటాయి. అక్కడివాళ్ళంతా ఆసత్రాన్ని వోపిచ్చాసుపత్రినిచూసినట్లు చూస్తారు. కాని అందులో వాళ్ళకి బయటవాళ్ళను గురించి ఏమీ సంబంధం వుండదు. సాయంత్రంవరకు కడుపునింపుకో గానికి ప్రయత్నంచేసి, కడుపునిండిన తర్వాత నిద్రపట్టేవరకు కూనిరాగంతీసి నిద్రపట్టినతర్వాత యీప్రపంచాన్ని మరచిపోవడం అలవాటు.

రాజయ్య అక్కడకువెళ్ళేసరికి సత్రమంతా సద్దుమణిగి వుంది. చాలమంది చలివలన ముడుచుకొని పడుకున్నారు. ఒకళ్ళకు మరొకళ్ళకు మధ్యనవున్న చోటు చాల తక్కువ. స్త్రీలు, పురుషులు, పిల్లలు అంతా పడుకొనివున్నారు. కాని ఒకమూల మాత్రం వో స్త్రీ గోడకు చేరగిలబడి కూర్చునివుంది. వీధిదీపాలు వెలుతురు ఆమె వరకు వచ్చి మసకబడింది. ఆసత్రానికంతకూ ఆవీధిదీపాలు వెలుతురే. ఎప్పుడైనా కోపం వచ్చి అదివెలగటం మానివేస్తే సత్రం చీకటిలో మునిగిపోయి వుంటుంది.

చిరువెలుతురుతో గోడకు చేరగిలబడివున్న ఆమెను పరిశీలనగాచూశాడు రాజయ్య. ఆమె పెదవులు ఎందుకో కదులుతున్నాయి. చలికికావచ్చు లేదా యిప్పటివరకు పాడిన పాటను గొణుక్కుంటూ వుండవచ్చు.

"యిక్కడ పాటలు పాడేది ఎవరు?" అడిగాడు రాజయ్య. ఆప్రశ్న విని ఆమె ఒక్కసారి వులిక్కిపడింది. కొంచెంసేపు మౌనముగావుండి వచ్చిన వ్యక్తివంక తేరిపార చూచి 'నేనే' అంది. ఆమెవంక పరిశీలనగా చూచి "బాబుగారు నిన్ను ఒకసారి రమ్మంటున్నారు" అన్నాడు రాజయ్య.

'సరే' అని అనుసరించింది ఆమె.

తలుపు తెరచిన చప్పుడు విని చెవులు రిక్కించాడు ధర్మరాజు. క్రొత్తరకం అడుగులు చప్పుడు విన్పించింది.

"పాటలుపాడే _ అమ్మాయి _ పిచ్చిది బాబూ!''

"ఊ" అని గంభీరంగాఅని కొంచెంసేపు వూరుకున్నాడు. ఆమెను చూడలేక పోయినా ఆమెరూపం అతని మనసులో ఒకరకం అగుపడుతూవుంది.

గంటసేపట్నుంచి పాటలు పాడే వ్యక్తి పిలిచి ఏదో అనాలని అనుకున్నాడు. కాని ఆమె ఎదురుగా నిలబడివుండేసరికి ఏమి మాట్లాడలేక పోతున్నాడు. అంతకు ముందు ఆమె పాట వింటూవుంటే ఈర్ష్య, క్రోధం కలిగేవి. యీరెండు గుండెలో మెదులుతూ వుండగానే ఆమెచచ్చిపోవాలని కోరుకున్నాడు. కాని యిప్పుడు గంభీరంగా మారిపోయాడు. ఆమెముందు మాట్లాడలేక పోతున్నాడు.

"నన్నుపిలిపించిన పనేమిటో చెప్పండి" నెమ్మదిగా తడబడుతూ అడిగింది ఆమె. ఆకంఠంలో నిశ్చలత, ఆశ, అగుపడ్డాయి రాజుకి. తడబాటు అగుపడలేదు.

"ఏమీలేదు....నువ్వు వెళ్ళిపో"

ఆమెవెళ్ళిపోతున్న అడుగుల చప్పుడు విన్నాడు. రాజయ్య ఆమెను గేటుబయటకు పంపినతరువాత ధర్మరాజు గదిలోకి వచ్చాడు.

"రాజయ్యా ఆ అమ్మాయి ఎవరు?" ధర్మరాజు అడిగేడు.

"ఎవరో అడుక్కుతినేది బాబూ. సత్రములో పడుకొని పాడుకొంటూ వుంది."

వులిక్కిపడ్డాడు ధర్మరాజు.

అడుక్కుతినేదానికి బ్రతుకుమీద ఆశ. దానికి ఏమివుందని— ఏమిమిగులుతుందని బ్రతకాలి. రోజూ అడుక్కుతింటూ వుండే దానికికూడా బ్రతుకుమీద ఆశ ఎందుకు వుండాలి.

యీ ఆశకి, బ్రతుక్కీ, మనిషికి ఏదో సంబంధమున్నట్లు అగుపడింది ధర్మరాజుకి.

"ఏమిటో బాబూ. మీరుచేసే పనులు అర్థంకావు. ఆమెను ఎందుకు పిలిపించారో— ఎందుకు పంపించారో తెలియదు. పడుకోండి చాల ప్రొద్దుపోయింది." అని రాజయ్యగదిలో నుంచి వెళ్ళిపోయాడు.

ఆమాటలు ధర్మరాజుకి వినబడలేదు. ఎక్కడనో ఆలోచిస్తున్నాడు. ఆమె పిచ్చిదైతే ఎందుకు వుండకూడదు. నిజంగా పిచ్చిదే అయివుంటుంది. కళ్ళున్న రాజయ్య తెలుసుకోలేకపోయాడు ఆది పిచ్చిదని. కళ్ళులేక తను మనసుతో చూశాడు. నిజంగా ఆమె పిచ్చిదే. ఏమీలేకుండా ఎందుకు అలా బ్రతుకుమీద కోరికతో పాడుకుంటుంది.

ధర్మరాజుకి ఆమెపిచ్చిదిగాను, లోకంలో మిగిలిన వాళ్ళంతా మోసంచేసే వాళ్ళుగాను అగుపడ్డారు. వెంటనే ఆ అమ్మాయిని పిలిచి చెప్పాలనిపించింది. "నీకు బ్రతుకు మీద ఆశ ఉండకూడదు. నీలాంటివాళ్ళు, నాలాంటివాళ్ళు యీప్రపంచానికి అనవసరం. యీప్రపంచానికి మనం అనవసరం. బ్రతకటానికి ఆశఒక్కటే చాలదు. యింకా లౌకికంగా చాలా హంగులు కావాలి. నాకు కళ్ళులేవు. నీకుకళ్ళుతప్ప మిగిలినవి లేవు. అంటే ధనం—మేడ— అమ్మ—నౌకర్లు నీకులేరు కాబట్టి ఆపాటపాడటం ఆపివేసి తీరికగా కూర్చుని చచ్చిపోవ గానికి ఆలోచించు.''

కాని ఆమాటలు ధర్మరాజు ఎవరితోనూ అనలేదు. మనసులోనే చెప్పుకున్నారు.

గడియారం పన్నెండుసార్లు మ్రోగింది.. యింకా నాలుగు గంటలు ఆగి యీరోజు పోయి మరోరోజులో వుండిపోతాడుతను. రోజుకిరోజుకి తన ఆలోచనంతతేడా—యీరోజు మారిపోతే శనివారం వస్తుంది. రాజయ్య ప్రొద్దున్నే తనను గుళ్ళోకి తీసుకు వెళ్తాడు.

గుడి..... అందరూ ఆదుర్దాగా వెళ్ళే ప్రదేశం. అక్కడఏదో శాంతివుందని వెతుక్కునే చోటు.

ప్రతిశనివారం రాజయ్య తనను గుడికి తీసుకు వెళ్తారు. కాని రాజయ్యవెంట వెళ్ళినట్లువుండదుతనకి. ఏదో మహత్తర శక్తి వెంట లాగినట్లువుంటుంది.

దేవుణ్ణి తను యింతవరకు చూడలేదు. కాని చూడనిరూపం అదోకరకంగా మెదడులో మెదులుతూ వుంటుంది. భావాల ఏకాగ్రత, స్వరూప నిర్ణయానికి గల సంబంధం అప్పుడే అర్థమయిందితనకి. అయినా తనకు శాంతి దొరకలేదు.

రేపు గుడిలోకి వెళ్ళేవరకు తనువుండడు. చచ్చిపోతాడు. యికముందు జీవితాన్ని గురించి ఆశకలిగేపాట, శాంతికోసం శనివారం పూజవుండదు. అమ్మతనకోసం ఏడ్వదు. అసలు అమ్మ తనముందు వుండదు. యీఆస్తికి యీధనానికి తను అధికారికాదు. తను చచ్చిపోయినతర్వాత ఎవరో అధికారి అవుతాడు. వాడైనా సుఖంగా బ్రతికితే అంతే చాలు.

కిటికీతలుపు తెరిచాడు. సత్రంలోనుంచి ఆమెపాటసన్నగా వినబడుతూవుంది. మరల కిటికీమూసి మెట్లుదిగి క్రిందకు వచ్చాడు తచ్చాడుతూ, యింటి ఎదురుగావున్న రోడ్డు




ఆంధ్రప్రదేశ్ అన్ని ముఖ్య నగరాలలోను మా ఏజంట్లు కలరు.

మరియు

మద్రాసు, బళ్లారి, హోస్పేటు, బరంపురం కటక్. ఖర్గపూరు, కలకత్తా, జంషెడ్‌పూరు, సింద్రి ధన్‌బాద్, నాగపూర్‌లలోను మా ఏజెంట్లు కలరు.

# బ్రతుకు భయం

మీదలారీలు వెళ్తున్నాయి మోగుతూ. ఆ రోడ్డుమీద అవి పగలుకన్నా రాత్రివేళ ఎక్కువగా తిరుగుతూ వుంటాయి. అందులో ఒకటి తనమీదగా వెళ్లిపోతే చాలు తన సమస్య పరిష్కారమవుతుంది.

మనిషికున్న సమస్యను పరిష్కారం చేయటానికి మనిషిచేత చేయబడ్డవస్తువు వుపయోగపడుతుంది.

క్రిందటివరండాలో రాజయ్య నిద్రపోతున్నాడు. నిద్రపోతున్నప్పుడు వాడిగ్గురకను చప్పుడు విని నవ్వుకున్నాడు ధర్మరాజు.

నెమ్మదిగా తడుముకుంటూ— గోడను పట్టుకొని నడుచుకొంటూ ఒకచోట ఆగిపోయాడు. అతనిచేతికి తలుపులు తగిలాయి. అదిగది అని గ్రహించాడు.

ఆగది ఎవరిదో ధర్మరాజుకి తెలియదు కాని లోపలినుంచి మూలుగులు వినబడేసరికి తల్లిగది అని గ్రహించాడు. ఆమూలుగులు విని ధర్మరాజు జాలిచెందలేదు. బాధపడలేదు. వికలంగా, కసిగా నవ్వుకున్నాడు.

అమ్మమీద చాలాకోపం వచ్చింది.

'అమ్మా! నీయంతపాపిష్టిది మరొకత్తె వుండదు. నన్ను గుడ్డివాణ్ణి గాకని ఏదో మమత అడ్డువచ్చి చంపకుండా వదలిపెట్టావు. ఇప్పుడు నేను జీవితానికి, ప్రపంచానికికూడ పనికి రానటువంటోడు' మనసులోనే అనుకొని తడుముకుంటూ అడుగులువేయసాగాడు.

లోపలనుంచి అమ్మమూలుగులు వినబడుతూనేవున్నాయి.

రాజయ్య గురక తారాస్థాయి నందుకుంటూవుంది.

రోడ్డుమీద లారీలమోత మాటిమాటికి వస్తోంది.

ఒకేరకమైన తన చెవులతో మూడు రకాల శబ్దాలు వింటున్నాడు.

తడుముకుంటూ కాంపౌండ్‌వాల్‌ను పట్టుకున్నాడు. దానివెంట తడుముకుంటూ గేటును పట్టుకొని దానినితీసి బయటకు వెళ్లి స్వేచ్ఛగా గాలిపీల్చుకున్నాడు. ఎప్పటినుంచో అనుకొంటున్న ఆశయం ఈరోజుకు నెరవేరినట్లయింది. ఆసమయంలో ఈయావిశాల ప్రపంచంలో తను ఒక్కడే స్వేచ్ఛాజీవి. అదృష్టవంతుడు అనుకున్నాడు.

దూరంనుంచి లారీమోత వినబడింది. ధర్మరాజుకు ఆశకల్గింది. తనులక్కడే నిలబడితే కొన్ని నిముషాలలో లారీ తనమీదుగా వెళ్లిపోతుంది. అప్పుడు తను ఎవరికీమిగలడు.

లారీమోతకొంచెం దగ్గరగా వస్తోంది. ధర్మరాజు గుండెలలో ఆవేగం హెచ్చింది. బరువుతో దడదడ కొట్టుకొనసాగాయి. శరీరం నుంచి చెమటలు పట్టసాగాయి.

కొంచెం సేపట్లో తనజీవితం ఆరిపోతుంది. అసలు యింతవరకు వెలగని జీవితం ఆరిపోతుంది. అక్కడ వెలుగు ఆరిపోయి ఆరిపోయి చీకటవ్వనుంది. పైన నక్షత్రాలు, తారు రోడ్డుమీద విద్యుద్దీపాలు మినుక్కు మినుక్కు మంటున్నాయి.

హృదయంలో విషాదపుతెర— దృక్కులు లేని ఆవయవాల నుంచి వేడివేడి బిందువులు —చీకటి—లారీమోత యిచ్చి అతని జీవిత్వాన్ని యింకించుకోటానికే అన్నట్టు వున్నాయి.

లారీ యింకా చాలా దగ్గరగా వచ్చింది.

మరుక్షణంలోనే తనకు మృత్యువు. ఆమరుక్షణంలో తనజీవితం వలయంలా తిరిగి తిరిగి ఆగిపోతుంది. లారీమీదకు వచ్చేసింది. తనగుండె ఆగిపోయింది. కొంచెంసేపు అతనికి అక్కడ ఏమిజరుగుతున్నట్టు తెలీదు.

కొంచెంసేపటికి తను ప్రక్కన కందకంలో పడివున్నాడు. చేతులు అక్కడక్కడ కొట్టుకుపోయాయి. లారీ ముందునుంచి తనను ఎవరో ప్రక్కకు తోసేశారు. లారీ తనమీదుగా పోలేదు. తను చచ్చిపోలేదు.

ధర్మరాజుకు ఏడుపు వచ్చింది. తనమీద కసొచ్చింది. తనను ప్రక్కకుత్రోసి పారిపోయాడు ఎవరో......

యింకెప్పుడు కాదుగదా ఇంకెన్ని సంవత్సరాలకుకూడాతను చచ్చిపోలేనని నీరసంగా నవ్వుకున్నాడు. తిరిగి నెమ్మదిగా అడుగులు వేసుకొంటూ గేటును చేరుకున్నాడు.

ప్రొద్దున్నే బద్ధకంగా లేవాలనుకోకలేని ధర్మరాజుకి యింటిముందు ఏదో గందరగోళం వినిపించుతూవుంది. మనుష్యుల కేకలు— మాటలు—వినబడుతున్నాయి.

రాజయ్యారాగా! అడిగాడు "ఏమి జరిగింది రా?"

"పాటలుపాడుతూ అడుక్కుతినేది రాత్రి లారీక్రింద చచ్చిపోయింది బాబూ" చెప్పిన కేకవేయాలనుకొని ఆపివేశాడు దానిని గుండెలలోనే. ●

## రచయితలకు సదవకాశం

చారిత్రక, జానపద, డిటెక్టివ్, మిస్టరీ నవలలు ప్రచురణకు కావలెను.

వివరములకు:

## వాసూ బుక్స్

రాజమండ్రి-2.

ఉచితము! ఉచితము!!!

## తెల్ల మచ్చలు

మా ప్రఖ్యాతివహించిన 'డాగ్‌సాఫ్' ప్రత్యేక ఔషధము తెల్లమచ్చలను సులభముగ పోగొట్టుటలో 1925 సం॥ నుండి ప్రఖ్యాతి వహించియున్నది. మూడురోజులు వాడినంతనే మచ్చల తెలుపుదనం, ఆపైనకొన్నిరోజుల్లో పూర్తిగా బాగుచేయు శక్తిగలదు. ఉచితంగా ఒక పాకెట్ మందుఇవ్వబడును. నకిలును చూచి మోసపోకండి.

**KAMLA PHARMACY No-35**

O., Katri Sarai, (Gaya) India